మార్చి 31, 2003

## 'స్పెషల్ ఎలక్ట్రానిక్ ఫండ్ ట్రాన్స్‌ఫర్' (ఎస్ఇఎస్‌టి) విధానాన్ని పరిచయం చేస్తున్న రిజర్వ్ బ్యాంకు

భారతీయ రిజర్వ్ బ్యాంకు మిగతా బ్యాంకులతో కలసి నిధుల బదలాయింపు కోసం ఒక ప్రత్యేక 'ఎలక్ట్రాన్' ఫండ్ ట్రాన్స్‌ఫర్ పథకాన్ని రూపొందించింది. దేశంలోని వివిధ బ్యాంకుల శాఖల మధ్య వేగంగా, భద్రంగా తమ నిధులను ఈ పథకం ద్వారా బదలాయించుకోవచ్చు. ఈ పథకం ఏప్రిల్ 1, 2003 నుండి బ్యాంకుల మధ్య నిధుల బదలాయింపు సెటిల్‌మెంట్‌తో ప్రారంభమవుతుంది.

**ఈ పథకం ప్రత్యేకతలు :**

- ఈ పథకంలో పాల్గొనే బ్యాంకు శాఖల ఖాతాదారుల మధ్య నిధుల చెల్లింపులు అదే రోజున అంతర్బ్యాంకు నిధుల బదలాయింపు ద్వారా పరిష్కరించుకోవచ్చు.
- బ్యాంకు నెట్‌వర్కుతో అనుసంధానమైన అన్ని బ్యాంకుల శాఖలకూ ఈ పథకం అనుకూలంగా ఉంటుంది. ఎస్ఇఎఫ్‌టి ద్వారా ఎలక్ట్రానిక్ మెసేజ్‌లు ఈ శాఖలకు శరవేగంతో చేరడం వల్ల నిధులు త్వరితగతిని గమ్యాన్ని చేరుకుంటాయి.
- ఎలక్ట్రానిక్ సెఫ్ట్ అభ్యర్థనలు నారిమన్ పాయింట్‌లో గల భారతీయ రిజర్వ్ బ్యాంకు జాతీయ క్లియరింగ్

సెల్, ముంబయి కార్యాలయంలో పరిశీలింపబడతాయి. అంతర బ్యాంకుల మధ్య నిధుల చెల్లింపుల పరిష్కారం మాత్రం ముంబయిలోని భారతీయ రిజర్వు బ్యాంకు కార్యాలయంలో జరుగుతుంది.

- ప్రతిరోజు అనగా సోమవారం నుంచి శుక్రవారం వరకు రోజుకు మూడు ఎస్ఇఎఫ్టి సెటిల్మెంట్లు (అంటే మధ్యాహ్నం 12 గంటలకు, 2 గంటలకు మళ్ళీ సాయంత్రం 4 గంటలకు) జరుగుతాయి. శనివారం కేంలం రెండు సార్లు అనగా 12 గంటలకు, 2 గంటలకు మాత్రమే జరుగుతాయి.

- లబ్ధిదారుని ఖాతాలోకి రావాల్సిన నిధులు తర్వాతి 'ఎస్ఇఎస్టి' సెటిల్మెంట్ ప్రారంభమయ్యే లోపు జమ అయ్యే ఏర్పాటు ఈ పథకంలో ఉంది.

- లబ్ధిదారుని ఖాతాకు జమ చేయలేని సందర్భాలలో అటువంటి నిధుల్ని అదేరోజు తర్వాతి సెటిల్మెంట్లో పంపిన వారి బ్యాంకుకు వాపసు చేయబడుతుంది. అలా వాపసు చేయడంలో విఫలం అయినపుడు లబ్ధిదారునికి ఆ సొమ్ము చేరినట్లుగా, జమ అయినట్లుగా భావించవచ్చు.

- సుమారు 2500 మించిన బ్యాంకు శాఖలు 500 నగరాలు ఎస్ఇఎఫ్టి పథకం పరిధిలోకి వస్తాయి.

స్టాక్ ఎక్చేంజ్లలో ఉన్న టి ప్లస్ టు ఆధారిత సెక్యూరిటీల

ఇచ్చిపుచ్చుకునే లావాదేవీల పరిష్కారం ఇప్పుడు ఈ పథకం వల్ల నిర్దేశించిన సమయంలో, అనుకున్న రీతిలో జరగడానికి వీలవుతుంది.

ఈ పథకం అమలుచేసే బ్యాంకులు - శాఖల వివరాలతో పాటు తదితర సమాచారాన్ని భారతీయ రిజర్వు బ్యాంకు వెబ్‌సైట్ www.rbi.org.in లో పొందవచ్చు.

అల్పనా కిల్లావాలా

జనరల్ మేనేజర్

పత్రికా ప్రకటన : 2002 - 2003/1018